వంద పడకల ఆస్పత్రి నిర్మాణాలపై కలెక్టర్ సమీక్ష


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

హైదరాబాద్ సిటీ, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): నగరంలో చేపట్టిన వంద పడకల ఆస్పత్రి భవన నిర్మాణ పనులపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కామాటిపురలో 100 పడకల ఆస్పత్రి, చార్మినార్‌లో ప్రభుత్వ నిజామియా టీబీ కాలేజీ, నిజామియా జనరల్ ఆస్పత్రిలో పునర్నిర్మాణ, పునరుద్ధరణ పనులు, కొత్త బ్లాక్‌ల నిర్మాణం, సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో శానిటేషన్, టాయిలెట్స్ బ్లాక్స్, యాకుత్‌పురాలోని ఎస్ఆర్‌టీ కాలనీలో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బండ్లగూడ ఏరియా ఆస్పత్రిలో 50 పడకల ఆస్పత్రి, డబీర్‌పుర ఏరియా ఆస్పత్రిలో 100 పడకలు, బార్కాస్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అప్‌గ్రేడేషన్ పనులు, లాలాపేట్ 30పడకల అర్బన్ హెల్త్ కేర్ సెంటర్, అడ్డగుట్ట 30పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు, నల్లకుంట ఓపీడీ బ్లాక్, సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ బిల్డింగ్, ఎర్రమంజిల్ ఎంసీహెచ్‌లో 200 పడకల ఆస్పత్రి, ప్రభుత్వ ఈఎన్టీ కోఠి హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్, నల్లకుంట ఫీవర్ ఆస్పత్రిలో 100 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, సీతాఫల్‌మండిలో 30 పడకల అర్బన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్, తదితర పనుల పురోగతిపై తెలంగాణ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇంజనీర్లు, డీసీహెచ్ఎస్, డీఎంహెచ్ఓలతో మాట్లాడి పనుల పురోగతిని తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ టెండర్ ప్రక్రియ మొదలుకాని వాటికి వెంటనే టెండర్లను పిలవాలని, నిర్మాణం మొదలైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమీక్షలో టీఎంఎస్ఐడీసీ సూపరింటెండెంట్ ఇంజనీర్ సురేందర్‌రెడ్డి, ఈఈ చలపతి రావు, డీఎంహెచ్ఓ వెంకట్, డీసీహెచ్ఎస్ సునీత, టీజీ ఎంఎస్ఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.నాయుడు, డీఈ పి. జగదీష్ ప్రసాద్ పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో జాతీయ గణాంక దినోత్సవం

ప్రశాంత చంద్ర మహలనోబిస్ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం కలెక్టరేట్‌లో జాతీయ గణాంక దినోత్సవాన్ని నిర్వహించారు.

వీసీల నియామకాల్లో బీసీలకు 50% కేటాయించాలి


సమావేశంలో అభివాదం చేస్తున్న ఎంపీ ఆర్. కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

బర్కత్‌పుర, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలకు త్వరలో చేపట్టనున్న వైస్‌చాన్స్‌లర్‌ల నియామకాల్లో బీసీలకు 50 శాతం కేటాయించాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. యూనివర్సిటీలలో 2400 ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో భర్తీ చేయనున్న నామినేటెడ్ పోస్టులలో కూడా 50 శాతం పదవులు బీసీలకు కోటా ఇవ్వాలని కోరారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జి.అనంతయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ జేఎన్‌టీయూ, పాలమూరు, ఉస్మానియా, శాతవాహన యూనివర్సిటీ వీసీ పోస్టులను బీసీలకు కేటాయించాలని, ఉన్నత విద్యామండలి చైర్మన్ పదవిలో కూడా బీసీనే నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు నీల వెంకటేష్, రాజేందర్, మల్లేష్‌యాదవ్, మోదీరాందేవ్ పాల్గొన్నారు.

బసవతారకం ఆస్పత్రిలో కేన్సర్‌పై సదస్సు


బసవతారకం ఆస్పత్రిలో జరిగిన సదస్సులో వైద్యులు

హైదరాబాద్ సిటీ, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): అత్యంత అరుదైన కేన్సర్ వ్యాధులకు మంచి చికిత్స అందించే వీలు ఏర్పడిందని బసవతారకం కేన్సర్ ఆస్పత్రి ట్రస్టు బోర్డు సభ్యులు, రేడియేషన్ ఆంకాలజిస్టు డాక్టర్ నోరి దత్తాత్రేయ పేర్కొన్నారు. శనివారం బసవతారకం కేన్సర్ ఆస్పత్రి ఆడిటోరియంలో కేన్సర్‌పై సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నోరి దత్తాత్రేయ, బసవతారకం ఆస్పత్రి సీఈఓ డాక్టర్ కృష్ణయ్య మాట్లాడారు. సార్కోమా అనే ఎముకలు, మృదు కణజాలాలలో కొవ్వు, కండరాలు, రక్త నాళాలు, నరాలు, లోతైన చర్మ కణజాలాలు, పీచు కణజాలాలలో అభివృద్ధి చెందే అరుదైన కేన్సర్‌పై అవగాహన కలిగించడం, వ్యాధిని గుర్తించడం, ఎలాంటి చికిత్స అందించాలనే అంశాలపై ఈ సదస్సులో నిపుణులు చర్చించారు. మెడికల్ డైరెక్టర్, డాక్టర్ టీఎస్ రావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.ఫణికోటేశ్వరరావు, ఆసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ కల్పనా రఘునాథ్, చెన్నైకి చెందిన ప్రముఖ మస్కిలోస్కెలిటన్ ఆంకో సర్జన్ డాక్టర్ ఆనంద రాజాతో పాటూ వైద్యులు శ్రీనాథ్‌గుప్తా, డాక్టర్ సృజన్ శుక్లా వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి కళాశాలకు ఐఎస్ఓ గుర్తింపు


దగ్గుపాటి సురేష్‌బాబుకు ఐఎస్ఓ సర్టిఫికెట్ అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు


దుండిగల్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు అంతర్జాతీయ ప్రమాణీకరణ సంస్థ నుంచి ఐఎస్ఓ 2001, 2018 ప్రమాణపత్రం లభించింది. శనివారం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐఎస్ఓ సర్టిఫికెట్‌ను యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షుడు దగ్గుబాటి సురేష్‌బాబు మాట్లాడుతూ పాఠ్యాంశాల రూపకల్పన, విద్యార్థులకు అనుకూలమైన విద్యాబోధనా పద్ధతులు, మంచి వనరులు, వసతుల కల్పన, ఆహ్లాదకరమైన వాతావరణం వంటివి విద్యా సంస్థలో ఉన్నందున ఈ సర్టిఫికెట్ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రధాన అధ్యాపకులు ఆచార్య సీడీ నాయుడు, పరిపాలనా డీన్ ఆచార్య డాక్టర్ చెన్నకేశవరావు, సమన్వయ కర్త డాక్టర్ డీవీ చంద్రమోహన్‌రావు పాల్గొన్నారు.

'పీఎం సూర్యఘర్- ముఫ్త్ బిజిలీ యోజన పోర్టల్ సమస్యలు పరిష్కరించాలి'

హైదరాబాద్ సిటీ, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): పీఎం సూర్యఘర్- ముఫ్త్ బిజిలీ యోజన పథకం పోర్టల్‌లో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బి.అశోక్‌కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి టి.శ్రీహరిబాబు డిమాండ్ చేశారు. ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్యభవన్‌లో శనివారం తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఈ పథకం కింద అపార్ట్‌మెంట్లు, సొసైటీలలో సోలార్ ఎనర్జీ స్థాపన కోసం ఉద్దేశించిన దరఖాస్తులను పోర్టల్ అంగీకరించడం లేదన్నారు. సాధారణంగా పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలు డిస్కంలకు చెందిన ఏడీఈల లాగిన్‌లోకి రావాలి కానీ, అలా జరగడం లేదన్నారు. పోర్టల్ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం, డిస్కంలు ప్రత్యేక దృష్టిసారిస్తే మెరుగైన ఫలితాలు సాధించే అవకాశముంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పరకాల రాజేష్, బాబునాయుడు పాల్గొన్నారు.

కల్కిని వీక్షించిన దర్శక, నిర్మాతలు

చిక్కడపల్లి, జూన్ 29(ఆంధ్రజ్యోతి): అమితాబ్‌బచ్చన్, దీపికా పడుకోన్, ప్రభాస్ నటించిన కల్కి సినిమాను ఆ సినిమా దర్శక, నిర్మాతలు వీక్షించారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సుదర్శన్ 35ఎంఎం థియేటర్‌లో శుక్రవారం రాత్రి 10గంటల నుంచి రాత్రి ఒంటిగంట వరకు మొత్తం సినిమాను దర్శక, నిర్మాతలు నాగ్‌అశ్విన్, స్వప్నదత్, ప్రేక్షకులతో కలిసి చూశారు. థియేటర్ మేనేజింగ్ పార్ట్‌నర్‌లు విశ్వంభర్, బాల్ గోవింద్‌రాజు, మేనేజర్‌లు శ్రీనివాస్‌రెడ్డి, కుమార్ వారి వెంట ఉన్నారు.



ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వరస్వామికి హైదరాబాద్ నార్సింగ్ సర్వీస్ రోడ్డులోని జయభేరి టెంపుల్ వీధికి చెందిన మాగంటి సత్యనారాయణమూర్తి, మధురావు కుటుంబసభ్యులు శనివారం రూ.40 లక్షలకు పైగా విలువగల బంగారు తాపడంతో చేసిన ఆభరణాలను సమర్పించారు. నాగాభరణం, జరాఝూటం, నాగపడగ, పానమట్టం, ధారపాత్ర, మకర తోరణం తదితర ఆభరణాలను ఈవో కేఎస్ రామారావు ద్వారా దేవస్థానానికి అందజేశారు.

– విజయవాడ(వన్‌టౌన్), జూన్ 29(ఆంధ్రజ్యోతి)

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీలో రగడ

- కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల మధ్య తోపులాట
- పోటాపోటీగా నినాదాలు.. తీవ్ర ఉద్రిక్తత


కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, తహసీల్దార్ నయీముద్దీన్


గొడవ పడుతున్న వారిని వారిస్తున్న ఎమ్మెల్యే గోపీనాథ్

ఖైరతాబాద్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కార్పొరేటర్‌కు బదులుగా ఆయన సతీమణి హాజరుకావడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రశ్నించారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎదురు ప్రశ్నించడంతో ఉద్రిక్తతకు దారి తీసింది. ఎమ్మెల్యే, తహసీల్దార్‌ల సమక్షంలోనే ఇరుపార్టీల కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది.

కార్పొరేటర్ సతీమణి వల్లే వివాదం

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసేందుకు లబ్ధిదారులతో పాటు ఖైరతాబాద్ తహసీల్దార్ కార్యాలయం నుంచి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌తోపాటు కార్పొరేటర్లు సీఎన్‌రెడ్డి, బాబాఫసియుద్దీన్‌లకు సమాచారం ఇచ్చారు. కల్యాణలక్ష్మి కింద 74, షాదీముబారక్ కింద 262 చెక్కులను పంపిణీకి సిద్ధం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించగా, బాబాఫసియుద్దీన్‌కు బదులుగా ఆయన సతీమణి చెక్కులు పంపిణీ చేశారు. ఈ విషయమై కొందరు బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రశ్నించగా వివాదం ప్రారంభమైంది. కార్పొరేటర్‌కు ఆరోగ్యం బాలేకపోవడంతో ఆయన సతీమణి ఇక్కడకు వచ్చారని కాంగ్రెస్ కార్యకర్తలు పేర్కొన్నారు. కాంగ్రెస్ హామీ మేరకు చెక్కులతో పాటు తులం బంగారం ఇవ్వాలని, మహిళలకు మహాలక్ష్మి డబ్బులు ఎప్పుడిస్తారని బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రశ్నించారు. దీంతో ఇరువర్గాల మధ్య తొలుపులాట జరిగింది. కాంగ్రెస్‌కార్యకర్తలు జై కాంగ్రెస్, జై రేవంతన్న అంటూ నినాదాలు చేయగా బీఆర్ఎస్ కార్యకర్తలు జై మాగంటి గోపీనాథ్ అంటూ నినాదాలు చేయడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలను అక్కడి నుంచి బయటకు పంపించారు. చివరకు పోలీసులు, తహసీల్దార్ కల్పించుకుని ఎమ్మెల్యేతోపాటు కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి, మరో కార్పొరేటర్ బాబాఫసియుద్దీన్ సతీమణితో చెక్కులు పంపిణీ చేయించగా వివాదం సద్దుమణిగింది. ఈ విషయమై మాగంటి మాట్లాడుతూ తన నియోజకవర్గ లబ్ధిదారులకు ఇతర నియోజకవర్గం పరిధిలో చెక్కులను పంపిణీ చేయడం సమంజసం కాదన్నారు. కాగా, తమకు ఉన్నతాధికారుల నుంచి తహసీల్దార్ నయీముద్దీన్ కార్యాలయంలోనే చెక్కులను పంపిణీ చేయాలనే ఆదేశాలున్నాయని చెప్పారు. కాగా, శనివారం సాయంత్రం వరకు చెక్కులను పంపిణీ చేయగా మరో 49 చెక్కులు మిగిలాయని, ఆధారాలతో కార్యాలయానికి వస్తే చెక్కులను అందజేస్తామని నయీముద్దీన్ తెలిపారు.

దేశాభివృద్ధే మోదీ లక్ష్యం

- బీజేపీకి ఆదరణ పెరుగుతోంది
- గ్రేటర్ ఎన్నికల్లో అధికారం సాధించాలి : కిషన్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): భారత్‌ను ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశంగా మార్చటమే లక్ష్యంగా ప్రధాని నరేంద్రమోదీ నిరంతరంగా చేస్తున్న కృషిని ప్రజలు మరోసారి ఆశీర్వదించి అధికారం ఇచ్చారని, తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీకి దీటుగా 8 సీట్లు గెలిపించి బీజేపీ పట్ల ప్రజలకు ఉన్న అభిమానాన్ని చాటారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం యూసుఫ్‌గూడ సవేర ఫంక్షన్ హాల్‌లో జూబ్లీహిల్స్ నియోజవకర్గం బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెట్ సభ్యుడిగా రెండోసారి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. బీజేపీని ఓడించేందుకు ఎంతో మంది ఎన్ని కుట్రలు పన్నినా పార్టీనాయకులు, కార్యకర్తలు అందరూ ఏకతాటిపై కృషి చేసి విజయం చేకూర్చారన్నారు. ఆరు నెలలలోనే ప్రజలు కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత చూపుతున్నారన్నారు. బీజేపీ శ్రేణులు ప్రజల పక్షాన ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తూ వారితో మమేకం కావాలన్నారు. రానున్న గ్రేటర్ ఎన్నికల్లో 88 నుంచి 100సీట్లు సాధించి అధికారం దిశగా అందరూ కలిసి కృసి చేయాలన్నారు. అదే ఉత్సాహంతో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగురవేసే వరకు పార్టీ కోసం అహర్నిశలు పనిచేయాలని పిలుపు నిచ్చారు. 'నేను ఎక్కడున్నా మీకు నిరంతరం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గం ఇన్‌చార్జి లంకల దీపక్ రెడ్డి, కన్వీనర్ కుంబాల గంగరాజు, డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, రాష్ట్ర, నగర నాయకులు చింతల రామచంద్రారెడ్డి, గౌతంరావు, కిలారి మనోహర్, ప్రేమ్‌కుమార్, బంగారు ప్రశాంత్, ఆలపాటి లక్ష్మీనారాయణ, కొలను సత్యనారాయణ, సుప్రియగౌడ్ పాల్గొన్నారు.

రమేష్ రాథోడ్ మృతి పట్ల సంతాపం

మాజీ ఎంపీ, బీజేపీ సీనియర్ నేత రమేష్ రాథోడ్ మృతి చెందిన వార్త తెలియటంతో సమావేశంలో ఆయన మృతికి సంతాపం ప్రకటించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు.

హెచ్ఎండీఏ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడి ఉద్యోగ విరమణ



హైదరాబాద్‌సిటీ, జూన్29 (ఆంధ్రజ్యోతి): హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్టు విభాగంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న విశ్వప్రసాద్ శనివారం ఉద్యోగవిరమణ పొందారు. అర్బన్ ఫారెస్టు విభాగంలో కొన్నేళ్లుగా పనిచేస్తున్న ఆయన హుస్సేన్‌సాగర్ తీరాన గల పార్కుల్లో గ్రీనరీ అభివృద్ధిలో కీలకంగా పనిచేశారు. ప్రధానంగా రాజ్‌భవన్, ప్రగతీభవన్‌తో పాటు ట్యాంక్‌బండ్, ఇందిరాగాంధీ రోటరీ, హుస్సేన్‌సాగర్ తీరాన కొత్తగా ఏర్పాటు చేసిన లేక్ ఫ్రంట్ పార్కులకు గ్రీనరీ, కొత్త థీమ్‌లను పరిచయం చేశారు. ల్యాండ్‌స్కేప్‌లను ప్రత్యేకంగా అభివృద్ధి చేశారు. అమీర్‌పేటలోని స్వర్ణజయంతి కాంప్లెక్స్‌లో గల జరిగిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో విశ్వప్రసాద్‌ను హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్‌అహ్మద్ అభినందించారు.

నిమ్స్‌లో పలువురు ...


మాట్లాడుతున్న నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప

హైదరాబాద్‌సిటీ, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): నిమ్స్‌లో ఉద్యోగం చేస్తున్న పలువురు ఉద్యోగులు శనివారం ఉద్యోగ విరమణ చేశారు. ఆసుపత్రిలోని లెర్నింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆస్పత్రి సంచాలకులు డాక్టర్ నగరి బీరప్ప వారిని సత్కరించి, వారి సేవల్ని కొనియాడారు. వేణుగోపాల్‌స్వామి, మురళీమోహన్, ద్రాక్షాయిని, స్టాఫ్‌నర్స్ షాహినబరిజెంట్ల, ఎస్తేర్, కుమారి, భగవానుడు ఫిట్టర్, కిషన్‌రావు కులకర్ణి, పూలమ్మ, అనసూయ, కిష్టమ్మ ఉద్యోగ విరమణ చేశారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రపంచమంతటా ఒకే రకంగా సైన్స్ : జేవీవీ

పంజాగుట్ట, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ వ్యాప్తంగా సైన్స్ ఒకే రకంగా ఉంటుందని, ఒక్కొక్క దేశంలో ఒక్కొక్కరికి నచ్చినట్లు ఉండదని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు ప్రొఫెసర్ ఎ.రామచంద్రయ్య అన్నారు. జన విజ్ఞాన వేదిక జూబ్లీహిల్స్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మధురానగర్‌లోని విజ్ఞాన్‌జ్యోతి పబ్లిక్ స్కూల్‌లో సైన్స్ క్లబ్ తరగతిలో భాగంగా బరువుకి గురువు పీటర్ హిగ్స్ అనే అంశం మీద సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ మన జీవన గమనానికి, గమ్యంకు దోహదపడుతుదంటూ సైన్స్ ఆవశ్యకతను వివరిస్తూ శాస్త్రీయ దృక్పథాన్ని అందరూ అలవర్చుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో జన విజ్ఞాన వేదిక హైదరాబాద్ జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షుడు సీహెచ్.చంద్రశేఖర్ రావు, ప్రధానకార్యదర్శి ఎం.రవీంద్రబాబు, హేమలత, సురేంద్ర, పాల్గొన్నారు.

మృతదేహంతో ఆస్పత్రి వద్ద నిరసన

ఖైరతాబాద్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): ఓ ఆస్పత్రిలోని కార్డియాలజీ విభాగంలో క్యాథ్ లాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న వ్యక్తి మృతి చెందాడు. ఆస్పత్రి వర్గాలు అతడిని విధుల నుంచి తొలగించడం వల్లే మృతి చెందాడంటూ అతడి కుటుంబీకులు మృతదేహంతో ఆస్పత్రి వద్ద నిరసనకు దిగారు. ఖైరతాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విద్యాగనర్‌కు చెందిన కనకారెడ్డి ఖైరతాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో ఔట్‌సోర్సింగ్ విధానంలో నడుస్తున్న కార్డియాలజీ విభాగంలో క్యాథ్ లాబ్ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. అతడు తరచూ మద్యం తాగి విధులకు వస్తున్నాడనే ఫిర్యాదుల మేరకు ఉద్యోగానికి ఇక రావద్దని శుక్రవారం ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. అతడు విద్యానగర్ ఫ్లై ఓవర్ కింద చనిపోయి ఉండడంతో విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అతడి మృతికి ఆస్పత్రి వర్గాలే కారణమని పేర్కొంటూ మృతదేహంతో ఆస్పత్రి వద్ద నిరసనకు దిగారు. దీంతో పోలీసులు ఇరువర్గాలతో చర్చించి ఆందోళన విరమింపజేశారు. కాగా ఆ ఉద్యోగికి ఆస్పత్రికి ఎలాంటి సంబంధమూ లేదని ఆస్పత్రి ప్రధానకార్యదర్శి తెలిపారు.

మహిళలకు సర్టిఫికేట్స్ ప్రదానం

బేగంపేట, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): మహిళలు స్వయం ఉపాధి వైపు దృష్టి సారించాలని జనశిక్షణ సంస్థ హైదరాబాద్ జిల్లా కో-ఆర్డినేటర్ మాల కొండయ్య అన్నారు. బేగంపేట డివిజన్‌లోని భగవంతాపూర్ బస్తీలో కొద్ది నెలలుగా మహిళా గ్రూపులకు స్వయం ఉపాధిపై జనశిక్షణ సంస్థ జ్యూట్ బ్యాగులు, టైలరింగ్ తదితర రంగాల్లో శిక్షణ నిర్వహించింది. శిక్షణ పూర్తయిన మహిళలకు శనివారం సంస్థ ప్రతినిధులు సర్టిఫికేట్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు శ్యామ్‌సుందర్‌తో పాటు కరుణాకర్, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

25వేల పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాలి

విద్యాశాఖ కార్యాలయ ముట్టడికి నిరుద్యోగ యువత యత్నం

ఖైరతాబాద్, జూన్29 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం ప్రకటించిన డీఎస్సీని రద్దు చేసి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 25 వేల మందితో మెగా డీఎస్సీని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ యువత విద్యాశాఖ కమిషనర్ కార్యాలయ ముట్టడికి యత్నించింది. పోలీసులు వీరిని అడ్డుకొని అరెస్టు చేశారు. శనివారం సైఫాబాద్‌లోని విద్యాశాఖ కార్యాలయం వద్ద ఓయూ విద్యార్థులు ముట్టడికి వస్తున్నారనే సమాచారంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరుద్యోగులు ముట్టడికి యత్నించడంతో పోలీసులు వెంటనే వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందనే ఆశాబావాన్ని వ్యక్తం చేస్తున్నట్లు నిరుద్యోగులు తెలిపారు.

చిల్లర కోసం వెళ్లి వచ్చేలోపు బ్యాగు మాయం

యూసుఫ్‌గూడ, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): ఆటో వ్యక్తికి చిల్లర ఇచ్చేందుకు చిల్లర కోసం పాన్‌షాపుకు వెల్లివచ్చేలోపు ఆటోలోని బ్యాగు మాయమైంది. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కార్మికనగర్‌లో నివసించే రేఖాఠాకూర్ శుక్రవారం సాయంత్రం స్నేహితురాలిని చూసేందుకు విరించి ఆస్పత్రికెళ్లి తిరిగి ఆటోలో కార్మికనగర్ వచ్చింది. అయితే ఆటో వ్యక్తికి చిల్లర ఇచ్చేందుకు పక్కనే ఉన్న పాన్‌షాపుకు వెళ్లి చిల్లర తీసుకుని వచ్చేలోపు ఆటోలో ఉన్న బ్యాగును గుర్తు తెలియని వ్యక్తి చోరీచేశాడు. బ్యాగులో రూ.5వేల నగదు, ఆధార్‌కార్డు తదితర వస్తువులు ఉన్నాయని పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

యూసుఫ్‌గూడ, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శనివారం కార్పొరేటర్ సీఎన్ రెడ్డి కార్యాయలంలో రహ్మత్‌నగర్ డివిజన్‌లోని నవీన్‌నగర్ సీనియర్ నాయకులు రాజు, వినాయక్‌నగర్ సీనియ్‌నాయకులు హరీష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరారు. వారికి కార్పొరేటర్ శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

'ఏఐ' ప్రాముఖ్యత ఎంతో ఉంది

డిప్యూటీ కమిషనర్ రవికుమార్


విద్యార్థుల నమూనాలను పరిశీలిస్తున్న కస్టమ్స్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్

బంజారాహిల్స్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): ఏ రంగంలో చూసినా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) టెక్నాలజీ దూసుకుపోతోందని, చాలావేగంగా టెక్నాలజీ రోజురోజూ మారుతోందని కస్టమ్స్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ అన్నారు. శనివారం బంజారాహిల్స్‌లోని ముఫకంజా ఇంజనీరింగ్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫీషియల్ ఇంజనీరింగ్(ఏఐ) విభాగం ఆధ్వర్యంలో ఎక్స్‌పోజినిక్స్-24 పేరుతో ఏఐ ఎక్స్‌పో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రవి కుమార్ మాట్లాడుతూ ఏ రంగంలో చూసినా ఆర్టిఫీషియల్ ఇంటిలిజన్స్ ప్రాముఖ్యత పెరిగిందని, విద్యార్థులు నిరంతరం ఎంత కొత్తగా ఆలోచిస్తే అంత మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. రోజురోజుకు మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ మరింత వినూత్నంగా ఆలోచించి ప్రాజెక్టుల రూపకల్పన చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ ఎక్స్‌పోలో కాలేజీకి చెందిన 76 బృందాలు పాల్గొన్నట్లు ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జాఫర్ జావెద్ అన్నారు. లాట్ సెన్సార్, ఏఆర్-వీఆర్, టెలిమెడిసిన్, ఫిన్‌టెక్నాలజీలతోపాటు పలు రకాల టెక్నాలజీల నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ సొసైటీ ట్రెజరర్ మీర అక్బర్ ఆలీఖాన్, డాక్టర్ ఫలాతుల్లా హుస్సేని, ప్రిన్సిపల్ మహిపాల్ సింగ్‌రావత్, ప్రొఫెసర్ ఉమ ఎన్ దుల్హరే, రిజిస్ట్రార్ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ్‌నగర్ బస్తీలో సమస్యలను పరిష్కరించాలి


బస్తీలో సమస్యలపై మేయర్ విజయలక్ష్మికి వినతిపత్రం ఇస్తున్న బస్తీ ప్రతినిధులు

పంజాగుట్ట, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ డివిజన్ ప్రేమనగర్ బస్తీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రేమ్‌నగర్ సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శి కేహెచ్.భగవాన్‌దాస్ విజ్ఞప్తి చేశారు. బస్తీలో సమస్యలపై శనివారం నగర మేయర్ గద్వాల విజయలక్ష్మిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీలో 20 సంవత్సరాల క్రితం వేసిన సీసీరోడ్లు ప్రస్తుతం దెబ్బతిన్నాయన్నారు. పైప్‌లైన్ పనుల నిమిత్తం రోడ్లను తవ్వివేశారని, అన్నీ గుంతలమయం అయ్యాయని చెప్పారు. బస్తీలో రోడ్లను నిర్మించాలని కోరారు. జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని మేయర్ హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు దయానంద్‌యాదవ్, మామిడి నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టులో పీఓడబ్ల్యూ రాష్ట్ర మహాసభలు

పంజాగుట్ట, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): ప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ) ఏపీ రాష్ట్ర మహాసభలకు నగరం వేదిక కానుంది. ఆగస్టు చివరివారంలో జరిగే మహాసభల్లో మేధావులు, హక్కుల కార్యకర్తలు, జర్నలిస్టులు, తదితరులు పాల్గొననున్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జి.ఝాన్సీ, అందే మంగ అధ్యక్షతన శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రొఫెసర్ రమామెల్కొటే, గుత్తా జ్యోత్స్న, ప్రొఫెసర్ పద్మజాషా, సజయ, వనమాల, సంధ్య, నాగమణి, వారిజా, జ్యోతి, న్యాయవాదులు స్వాతి, వసుధ, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.అనసూయ, జ్యోతి, కార్యదర్శి సీత, కోశాధికారి గీత, తదితరులు పాల్గొన్నారు. వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం పీఓడబ్ల్యూ ఏపీ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా ప్రొఫెసర్ శాంతాసిన్హా, కార్యదర్శిగా ప్రొఫెసర్ సమున్నత, కోశాధికారిగా జి.అనసూయలతో పాటు పలువురు ఎన్నికయ్యారు.


'అమ్మనీ' ఆధ్వర్యంలో రేపు 5కే రన్

పంజాగుట్ట, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారత, మహిళల ఆరోగ్యం, ప్రకృతి జీవన శైలిపై అవగాహన పెంపొందించడానికి తమ సంస్థ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామని అమ్మనీ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు డాక్టర్ ఆమని తెలిపారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూలై 1న నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో 5కే రన్ నిర్వహిస్తున్నామని చెప్పారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు భారతి, కోశాధికారి యమున, న్యాయ సలహాదారు జస్బీర్ సింగ్, కుసుమ బోగరాజులతో కలిసి రన్ పోస్టరును ఆవిష్కరించారు.

ఈ రన్‌లో రాష్ట్ర శాసనసభ స్పీకర్ జి.ప్రసాద్ కుమార్, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, డి.అనసూయ, బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంతోపాటు పలువురు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో ఫౌండేషన్ సంయుక్త కార్యదర్శి వెంకట్ రెడ్డి, కార్యదర్శి అక్బర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

శేష జీవితాన్ని కుటుంబంతో గడపాలి

ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులతో సీపీ


రిటైర్డ్ అధికారుల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి


ఉద్యోగ విరమణ పొందిన అధికారులతో సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి, జాయింట్ సీపీ జోయల్ డేవిస్

హైదరాబాద్ సిటీ, జూన్ 29(ఆంధ్రజ్యోతి): పోలీస్ శాఖలో చేరినప్పటి నుంచి రాత్రిపగలూ తేడా లేకుండా 24/7 ప్రజారక్షణ, శాంతి భద్రతల పరిరక్షణకు కష్టపడ్డారు. ఇకపై శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులతో హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. సిటీ కమిషనరేట్ పరిధిలో కానిస్టేబుల్ నుంచి ఎస్పీ స్థాయి వరకు మొత్తం 84 మంది పోలీస్ అధికారులు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. విధినిర్వహణలో శక్తివంచన లేకుండా పనిచేశారన్నారు. కార్యక్రమంలో అడ్మిన్ జాయింట్‌సీపీ పరిమళ హనా నూతన్, పోలీస్‌అధికారుల సంఘం అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

- **సైబరాబాద్‌లో 9 మంది..**

సైబరాబాద్ కమిషనరేట్‌లో 9 మంది పోలీస్ అధికారులు శనివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా సీపీ అవినాశ్ మహంతి మాట్లాడుతూ.. పోలీస్ శాఖకు ఉన్నతమైన సేవలందించి, ప్రజల మన్ననలు పొంది పదవీ విరమణ పొందిన అధికారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వారి కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా మాట్లాడారు. రిటైర్ అయిన అధికారులను పూల దండలు, శాలువాలతో సన్మానించారు. జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో జాయింట్ సీపీ జోయల్ డేవిస్ పాల్గొన్నారు.

వంద పడకల ఆస్పత్రి నిర్మాణాలపై కలెక్టర్ సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

హైదరాబాద్ సిటీ, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): నగరంలో చేపట్టిన వంద పడకల ఆస్పత్రి భవన నిర్మాణ పనులపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కామాటిపురలో 100 పడకల ఆస్పత్రి, చార్మినార్‌లో ప్రభుత్వ నిజామియా టీబీ కాలేజీ, నిజామియా జనరల్ ఆస్పత్రిలో పునర్నిర్మాణ, పునరుద్ధరణ పనులు, కొత్త బ్లాక్‌ల నిర్మాణం, సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో శానిటేషన్, టాయిలెట్స్ బ్లాక్స్, యాకుత్‌పురాలోని ఎస్‌ఆర్‌టీ కాలనీలో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బండ్లగూడ ఏరియా ఆస్పత్రిలో 50 పడకల ఆస్పత్రి, డబీర్‌పుర ఏరియా ఆస్పత్రిలో 100 పడకలు, బార్కాస్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అప్‌గ్రేడేషన్ పనులు, లాలాపేట్ 30పడకల అర్బన్ హెల్త్ కేర్ సెంటర్, అడ్డగుట్ట 30పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు, నల్లకుంట ఓపీడీ బ్లాక్, సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ బిల్డింగ్, ఎర్రమంజిల్ ఎంసీహెచ్‌లో 200 పడకల ఆస్పత్రి, ప్రభుత్వ ఈఎన్టీ కోఠి హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్, నల్లకుంట ఫీవర్ ఆస్పత్రిలో 100 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, సీతాఫల్‌మండిలో 30 పడకల అర్బన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్, తదితర పనుల పురోగతిపై తెలంగాణ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇంజనీర్లు, డీసీహెచ్‌ఎస్, డీఎంహెచ్‌ఓలతో మాట్లాడి పనుల పురోగతిని తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ టెండర్ ప్రక్రియ మొదలుకాని వాటికి వెంటనే టెండర్లను పిలవాలని, నిర్మాణం మొదలైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమీక్షలో టీఎంఎస్‌ఐడీసీ సూపరింటెండెంట్ ఇంజనీర్ సురేందర్‌రెడ్డి, ఈఈ చలపతిరావు, డీఎంహెచ్‌ఓ వెంకట్, డీసీహెచ్‌ఎస్ సునీత, టీజీ ఎంఎస్‌ఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.నాయుడు, డీఈ పి. జగదీష్ ప్రసాద్ పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో జాతీయ గణాంక దినోత్సవం

ప్రశాంత చంద్ర మహలనోబిస్ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం కలెక్టరేట్‌లో జాతీయ గణాంక దినోత్సవాన్ని నిర్వహించారు.

వీసీల నియామకాల్లో బీసీలకు 50% కేటాయించాలి



సమావేశంలో అభివాదం చేస్తున్న ఎంపీ ఆర్. కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

బర్కత్‌పుర, జూన్ 29 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలకు త్వరలో చేపట్టనున్న వైస్‌చాన్స్‌లర్‌ల నియామకాల్లో బీసీలకు 50 శాతం కేటాయించాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. యూనివర్సిటీలలో 2400 ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో భర్తీ చేయనున్న నామినేటెడ్ పోస్టులలో కూడా 50 శాతం పదవులు బీసీలకు కోటా ఇవ్వాలని కోరారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జి.అనంతయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ జేఎన్‌టీయూ, పాలమూరు, ఉస్మానియా, శాతవాహన యూనివర్సిటీ వీసీ పోస్టులను బీసీలకు కేటాయించాలని, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ పదవిలో కూడా బీసీనే నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు నీల వెంకటేష్, రాజేందర్, మల్లేష్‌యాదవ్, మోదీరాందేవ్ పాల్గొన్నారు.

బసవతారకం ఆస్పత్రిలో కేన్సర్‌పై సదస్సు



బసవతారకం ఆస్పత్రిలో జరిగిన సదస్సులో వైద్యులు

హైదరాబాద్ సిటీ, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): అత్యంత అరుదైన కేన్సర్ వ్యాధులకు మంచి చికిత్స అందించే వీలు ఏర్పడిందని బసవతారకం కేన్సర్ ఆస్పత్రి ట్రస్టు బోర్డు సభ్యులు, రేడియేషన్ ఆంకాలజిస్టు డాక్టర్ నోరి దత్తాత్రేయ పేర్కొన్నారు. శనివారం బసవతారకం కేన్సర్ ఆస్పత్రి ఆడిటోరియంలో కేన్సర్‌పై సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నోరి దత్తాత్రేయ, బసవతారకం ఆస్పత్రి సీఈఓ డాక్టర్ కృష్ణయ్య మాట్లాడారు. సార్కోమా అనే ఎముకలు, మృదు కణజాలాలలో కొవ్వు కండరాలు, రక్త నాళాలు, నరాలు, లోతైన చర్మ కణజాలాలు, పీచు కణజాలాలలో అభివృద్ధి చెందే అరుదైన కేన్సర్‌పై అవగాహన కలిగించడం, వ్యాధిని గుర్తించడం, ఎలాంటి చికిత్స అందించలనే అంశాలపై ఈ సదస్సులో నిపుణులు చర్చించారు. మెడికల్ డైరెక్టర్, డాక్టర్ టీఎస్ రావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.ఫణికోటేశ్వరరావు, అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ కల్పనా రఘునాథ్, చెన్నైకి చెందిన ప్రముఖ మస్కిలోస్కెలిటన్ ఆంకో సర్జన్ డాక్టర్ ఆనంద రాజాతో పాటూ వైద్యులు శ్రీనాథ్‌గుప్తా, డాక్టర్ సృజన్‌శుక్లా వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

వీఎన్‌ఆర్ విజ్ఞానజ్యోతి కళాశాలకు ఐఎస్‌ఓ గుర్తింపు



దగ్గుపాటి సురేష్‌బాబుకు ఐఎస్‌ఓ సర్టిఫికెట్ అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

దుండిగల్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): వీఎన్‌ఆర్ విజ్ఞానజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు అంతర్జాతీయ ప్రమాణీకరణ సంస్థ నుంచి ఐఎస్‌ఓ 2001, 2018 ప్రమాణపత్రం లభించింది. శనివారం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐఎస్‌ఓ సర్టిఫికెట్‌ను యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షుడు దగ్గుబాటి సురేష్‌బాబు మాట్లాడుతూ పాఠ్యాంశాల రూపకల్పన, విద్యార్థులకు అనుకూలమైన విద్యాబోధనా పద్ధతులు, మంచి వనరులు, వసతుల కల్పన, ఆహ్లాదకరమైన వాతావరణం వంటివి విద్యాసంస్థలో ఉన్నందున ఈ సర్టిఫికెట్ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రధాన అధ్యాపకులు ఆచార్య సీడీ నాయుడు, పరిపాలనా డీన్ ఆచార్య డాక్టర్ చెన్నకేశవరావు, సమన్వయ కర్త డాక్టర్ డీవీ చంద్రమోహన్‌రావు పాల్గొన్నారు.

'పీఎం సూర్యఘర్- ముఫ్త్ బిజిలీ యోజన పోర్టల్ సమస్యలు పరిష్కరించాలి'

హైదరాబాద్ సిటీ, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): పీఎం సూర్యఘర్- ముఫ్త్ బిజిలీ యోజన పథకం పోర్టల్‌లో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బి.అశోక్‌కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి టి.శ్రీహరిబాబు డిమాండ్ చేశారు. ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్యభవన్‌లో శనివారం తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఈ పథకం కింద అపార్ట్‌మెంట్లు, సొసైటీలలో సోలార్ ఎనర్జీ స్థాపన కోసం ఉద్దేశించిన దరఖాస్తులను పోర్టల్ అంగీకరించడం లేదన్నారు. సాధారణంగా పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలు డిస్కంలకు చెందిన ఏడీఈల లాగిన్‌లోకి రావాలి కానీ, అలా జరగడం లేదన్నారు. పోర్టల్ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం, డిస్కంలు ప్రత్యేక దృష్టిసారిస్తే మెరుగైన ఫలితాలు సాధించే అవకాశముంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పరకాల రాజేష్, బాబునాయుడు పాల్గొన్నారు.

కల్కిని వీక్షించిన దర్శక, నిర్మాతలు

చిక్కడపల్లి, జూన్ 29(ఆంధ్రజ్యోతి): అమితాబ్‌బచ్చన్, దీపికా పదుకోన్, ప్రభాస్ నటించిన కల్కి సినిమాను ఆ సినిమా దర్శక, నిర్మాతలు వీక్షించారు. ఆర్టీసీక్రాస్‌రోడ్‌లోని సుదర్శన్ 35ఎంఎం థియేటర్‌లో శుక్రవారం రాత్రి 10గంటల నుంచి రాత్రి ఒంటిగంట వరకు మొత్తం సినిమాను సినిమా దర్శక నిర్మాతలు నాగ్ అశ్విన్, స్వప్నదత్, ప్రేక్షకులతో కలిసి చూశారు. థియేటర్ మేనేజింగ్ పార్టనర్‌లు విశ్వంభర్, బాల్‌గోవింద్‌రాజు, మేనేజర్‌లు శ్రీనివాస్‌రెడ్డి, కుమార్ వారి వెంట ఉన్నారు.



ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వరస్వామికి హైదరాబాద్ నార్సింగ్ సర్వీస్ రోడ్డులోని జయభేరి టెంపుల్ వీధికి చెందిన మాగంటి సత్యనారాయణమూర్తి, మధురావు కుటుంబసభ్యులు శనివారం రూ.40 లక్షలకు పైగా విలువగల బంగారు తాపడంతో చేసిన ఆభరణాలను సమర్పించారు. నాగాభరణం, జరాఘూటం, నాగపడగ, పానమట్టం, ధారపాత్ర, మకర తోరణం తదితర ఆభరణాలను ఈవో కేఎస్ రామారావు ద్వారా దేవస్థానానికి అందజేశారు.

- విజయవాడ(వన్‌టౌన్), జూన్ 29(ఆంధ్రజ్యోతి)

దశలవారీగా సమస్యల పరిష్కారం

- ఎమ్మెల్యే శ్రీగణేష్



లోహియానగర్‌లో నిర్లక్ష్యంగా వదిలివేసిన బోరును అధికారులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

మారేడుపల్లి, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): దశలవారీగా సమస్యలు పరిష్కరిస్తానని, గత పాలకుల నిర్లక్ష్యంతో మోండా డివిజన్ పరిధిలోని వెస్ట్, ఈస్ట్ మారేడుపల్లి కాలనీ ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేష్ విమర్శించారు. శనివారం డివిజన్ పరిధిలోని లోహియానగర్, తారకరామనగర్, అంబేడ్కర్‌నగర్ బస్తీలలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శ్రీగణేష్ మాట్లాడుతూ... గత పాలకుల నిర్లక్ష్య ధోరణి కారణంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించకపోవడం వలన సమస్యలు తరచూ ఉత్పన్నమవుతున్నాయని విమర్శించారు. సమస్యలను గుర్తించి వాటి శాశ్వత పరిష్కారానికి దశలవారీగా చర్యలు చేపట్టి పరిష్కరిస్తానని చెప్పారు.

ఈ కార్యక్రమంలో నాయకులు నాగేష్ యాదవ్, మహిళా విభాగం అధ్యక్షులు ధనలక్ష్మీ, ప్రతాప్, రౌతు రాజయ్య, బాబురావు, శ్యాంసుందర్‌రెడ్డి, బద్రినాథ్, సి.సంతోష్, దాస్, బాబయ్య యాదవ్, కోటయ్య, మంద సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ సమగ్రాభివృద్ధికి కృషి

తిరుమలగిరి : కంటోన్మెంట్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. శనివారం బొల్లారంలోని బాబా సాహెబ్ అంబేడ్కర్ యువక సంఘం సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చేయడానికి అధికారుల సహకారం అవసరమని, నిధులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాష్, బోయిన్‌పల్లి మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ ఖదీరవన్ రాజగోపాలన్, మాజీ వైస్ ఛైర్మన్ వేణుగోపాల్ రెడ్డి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నరసింహన్, జీవీ బాల్‌రాజ్, బాబా సాహెబ్ అంబేడ్కర్, యువక సంఘం అధ్యక్షుడు బీఆర్. శ్రీనివాస్, ప్రధాన, కార్యదర్శి నర్సింగరావు, నాగేష్, జీ.నర్సింగరావు, అశోక్, విశాల్, సన్నీ, పవన్, శ్రవణ్, క్యామి పాల్గొన్నారు.

తిరుమలగిరి చెరువును అందంగా తీర్చిదిద్దుతా

తిరుమలగిరి చెరువును అందంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. చెరువు వద్ద ఏర్పాటు చేసిన రింగు సివర్‌ను కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్‌తో కలిసి ప్రారంభించారు. చెరువులోకి మురికి నీరు రాకుండా రింగు సివరును నిర్మించినట్లు తెలిపారు. మలాని కాలనీ, తిరుమలగిరి విలేజ్, ప్రాంతవాసులకు ఆహ్లాదకరంగా చెరువును అభివృద్ధి చేస్తున్నామన్నారు. తేజ్‌పాల్, విజయ్, పోల రమేష్, రంగ రవీందర్ గుప్తా, షైఖల్ అబ్రహం, నాగేని సరిత పాల్గొన్నారు.



చేనేత వస్త్ర ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వస్త్రాలను ఆసక్తిగా పరిశీలిస్తున్న వినియోగదారులు

తార్నాక ఐఐసిటీ స్టాఫ్ క్లబ్‌లో...
చేనేత హస్తకళా ప్రదర్శన ప్రారంభం

తార్నాక, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): నగర ప్రజలకు ఫ్యాషన్ వస్త్రాలను ఒకే వేదికపై అందించేందుకు కళా సిల్క్ సొసైటీ ఆధ్వర్యంలో చేనేత హస్తకళా ప్రదర్శనను శనివారం తార్నాకలోని ఐఐసిటీ స్టాఫ్ క్లబ్‌లో ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే పోచంపల్లి చీరలు, బెడ్ షీట్స్, వెస్ట్ బెంగాల్ జాంధాన్ని చీరలు, రాజస్థానీ కోటా చీరలు, మంగళగిరి, ఉప్పాడ, చీరాల, వెంకటగిరి, ధర్మవరం చీరలు, కలంకారి చేనేత డ్రెస్ మెటీరియల్, లక్నో చెకెన్ వర్క్ కుర్తిస్, వన్ గ్రామ్ గోల్డ్ ఆభరణాలు, తిరోక్ష్ వస్త్రాలు ఎగ్జిబిషన్‌లో వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని ఎగ్జిబిషన్ నిర్వాహకులు వికాస్ జైన్ శనివారం తెలిపారు. ఈ చేనేత హస్తకళా ప్రదర్శన జూలై 22వరకు తార్నాకలోని ఐఐసిటీ స్టాఫ్ క్లబ్‌లో కొనసాగుతుందని, నగర ప్రజలు సద్వినియోగ పరుచుకుని చేనేత హస్తకళలను మరింత ప్రోత్సహించాలని కోరారు.



ఆదం సంతోష్‌కుమార్‌కు పుష్పగుచ్ఛాలందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యే శ్రీగణేశ్

ఘనంగా టీపీసీసీ కార్యదర్శి ఆదం సంతోష్‌కుమార్ జన్మదిన వేడుకలు

బౌద్ధనగర్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి, సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి, రైల్వే కార్మికనాయకుడు ఆదం సంతోష్‌కుమార్ జన్మదిన వేడుకలు కార్యకర్తలు, నాయకుల మధ్య శుక్రవారం రాత్రి సీతాఫల్‌మండిలోని మల్టీపర్పస్ ఫంక్షన్‌హాలులో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మంత్రి పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, కంటోన్మెంట్ శాసనసభ్యుడు శ్రీగణేశ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై ఆదం సంతోష్‌కుమార్‌కు పుష్పగుచ్ఛాలందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్‌కుమార్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. ప్రజా సమస్యలపై స్పందించి వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనాయకుడు ఆదం సృజన్, మాజీ కార్పొరేటర్ ఆదం ఉమాదేవి, నాయకులు జలంధర్‌రెడ్డి, కొండల్ వేంకటేశ్వరరావు, సందీప్‌రాజ్, షకీల్‌ఖాన్, అనిల్‌కుమార్, హరి తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్ రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న విజయా డెయిరీ మినీ లారీ అసోసియేషన్ సభ్యులు

మినీ లారీ అసోసియేషన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

- డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్ రెడ్డి

తార్నాక, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): లాలాపేట్‌లోని విజయా డెయిరీలో పని చేస్తున్న మినీ లారీ అసోసియేషన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు విజయా డెయిరీ మినీ లారీ అసోసియేషన్ సభ్యులు శనివారం డిప్యూటీ మేయర్‌ను తార్నాకలోని ఆమె క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ విజయా డెయిరీ యాజమాన్యం 2012 మోడల్ వాహనాలు కాకుండా, 2010 మోడల్ వాహనాల వాడకాన్ని అనుమతించేవిధంగా చొరవ తీసుకోవాలని మినీ లారీ అసోసియేషన్ సభ్యులు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. మినీ లారీ అసోసియేషన్ సభ్యుల సమస్యలను డెయిరీ జనరల్ మేనేజర్‌తో పాటు, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.



చెక్కును అందిస్తున్న అధ్యక్షుడు చిలుకు స్వామి, ఉపాధ్యక్షుడు రామ్మోహన్

బాధిత కుటుంబానికి రూ.5లక్షల చెక్కు అందజేత

రెజిమెంటల్‌బజార్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సభ్యుడైన చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు ఎంబీఎఫ్ సస్పెండ్ అమౌంట్ చెక్కును సొసైటీ అధ్యక్షులు చిలుకు స్వామి కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... సొసైటీలో సభ్యత్వం ఉండి మృతి చెందినవారి కోసం పెండింగ్‌లో ఉన్న ఫండ్‌ను వారి కుటుంబాలకు అందిస్తున్నట్లు తెలిపారు. సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫండ్‌ను కొత్త బోర్డు నియామకం తరువాత ప్రత్యేక చర్యలు తీసుకుని చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు రూ.5,20,537 చెక్కును అందజేసినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఎంబీఎఫ్ ఫండ్‌ను మిగతా సభ్యుల కుటుంబాలకు వీలయినంత త్వరగా అందజేయడానికి కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకురాలి ఆత్మహత్య

- ఏమండీ.. నేను చేసిన అప్పులు కట్టుకో అంటూ..
- భర్తకు ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకున్న భార్య



మాధురి అలియాస్ పప్పి

అడ్డగుట్ట, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందుల కారణంగా బీఆర్ఎస్ నాయకురాలు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. లాలాపేట్ సాయినగర్‌కు చెందిన సైదులు భార్య మాధురి అలియాస్ పప్పి బీఆర్ఎస్ పార్టీలో మహిళా కార్యకర్తగా చురుగ్గా పనిచేస్తున్న ఈమెకు పెళ్లై తొమ్మిదేళ్లు అవుతున్నా ఇంతవరకు పిల్లలు లేరు. పీకల దాక అప్పులు కావడంతో శనివారం రాత్రి ఇంట్లో ఫాన్‌కు ఉరేసుకునే ముందు తన భర్తకు ఫోన్ చేసి ఏమండీ ... అప్పులు చేశా కట్టుకో, నేను ఉరివేసుకుంటానని ఫోన్ చేయడంతో అప్పటికప్పుడు భర్త ఇంటిపక్కన వాళ్లకు సమాచారం ఇచ్చాడు. ఓ మహిళ తలుపు తీసి చూసేసరికి పప్పి ఫ్యాన్‌కు ఉరేసుకుని అప్పటికే ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న లాలాగూడ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 29(ఆంధ్రజ్యోతి) : గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన మేడ్చల్ రైల్వే స్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు కథనం ప్రకారం.. మేడ్చల్ రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని 24 ఏళ్ల యువకుడు గౌడవెల్లి - మేడ్చల్ రైల్వే స్టేషన్‌ల మధ్య రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైలు పట్టాలపై తలపెట్టి ఆత్మహత్య చేసుకున్నాడని రైల్వే పోలీసులు తెలిపారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు కారణంగానే ఆత్మహత్య చేసుకున్నాడని రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.



రసూల్‌పురాలో క్రియా సహాయం స్వచ్ఛంద సేవా సంస్థ సమావేశంలో ప్రముఖ న్యాయవాది సుభాషిణి, వందన

'దానాపూర్' రైలు ప్రయాణికులకు శుభవార్త

- ఇక నుంచి మీ బెర్తులో సుఖంగా ప్రయాణించండి
- సికింద్రాబాద్‌లో ఆర్పీఎఫ్ పోలీసుల స్పెషల్ డ్రైవ్ ఫలితమిది



దానాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): దానాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు అంటేనే ప్రయాణికులు బెంబేలెత్తిపోయేవారు. ఇప్పటి వరకు ఈ రైలు రిజర్వేషన్ బోగీల్లో సాధారణ ప్రయాణికులు, టికెట్ తీసుకోకుండా ప్రయాణం చేసే వారే ఎక్కువగా కనిపించేవారు. రిజర్వేషన్ చేసుకున్న బెర్తుల్లో ప్రయాణికులను బెదిరించి బీహారీలు కూర్చునేవారు. దీంతో రిజర్వేషన్ చేసుకున్నా జనరల్ బోగీలో ప్రయాణం చేసినట్లే ఉండేది. బీహారీల ఆగడాలకు ఆర్పీఎఫ్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ ద్వారా చెక్ పెడుతున్నారు.

సికింద్రాబాద్ నుంచి బీహార్‌కు వెళ్లే దానాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఉదయం 9.25 గంటల సమయంలో ప్లాట్ ఫాంపైకి చేరుకుంటుంది. ఆర్పీఎఫ్ పోలీసులు ఈ రైలు ప్రతి బోగి వద్ద ఒకరు ఉంటూ రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులను బోగిలోకి ఎక్కించి సాధారణ ప్రయాణికులను జనరల్ బోగిలోకి పంపిస్తున్నారు. దీంతో దానాపూర్ ఎక్స్‌ప్రెస్‌కు రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అదనంగా రెండు జనరల్ బోగీలు ఏర్పాటు చేయాలి

ఇప్పటి వరకు జనరల్ టికెట్లు తీసుకున్న ప్రయాణికులు రిజర్వేషన్ బోగిలో ప్రయాణం చేసేవారు. ఆర్పీఎఫ్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేపట్టడంతో ఉన్న జనరల్ బోగిలో వందల మంది ప్రయాణికులు ప్రయాణం చేయడం కష్టంగా మారింది. బీహార్ వైపు వెళ్లే రైలు ఇదొక్కటే కావడం, హైదరాబాద్ నగర శివారులో వేలాదిగా ఉన్న బీహార్ కార్మికులను దృష్టిలో ఉంచుకుని దానాపూర్ ఎక్స్‌ప్రెస్‌కు ముందు ఒకటి, వెనుక వైపు ఒక జనరల్ బోగిని ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులకు ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతర్



కూల్చి వేయకుండా వదిలేసిన అక్రమ నిర్మాణం

రెజిమెంటల్‌బజార్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్‌లో ఓ లాడ్జి నిర్వాహకుడు అక్రమ నిర్మాణంతోపాటు ట్రాన్స్‌ఫార్మర్ కోసం దిమ్మె నిర్మించడంతో కాంగ్రెస్ నాయకులు, స్థానికులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ దృష్టికి తీసుకెళ్లారు. స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే అక్రమ నిర్మాణం అయితే చర్యలు తీసుకోవాలని టౌన్‌ప్లానింగ్ అధికారులకు సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెను తొలిగించారు. కానీ అక్రమ నిర్మాణం తొలిగించలేదు. ఈ విషయం స్థానికులు మళ్లీ ఎమ్మెల్యేకు ఫిర్యాదుచేయడంతో శనివారం టౌన్‌ప్లానింగ్ అధికారులు సందర్శించి అక్రమ నిర్మాణంను పరిశీలించారు. ఈ విషయంపై ఆంధ్రజ్యోతి డిప్యూటీ సిటీ ప్లానర్‌ను ఫోన్‌లో సంప్రదించగా పరిశీలించి అక్రమ నిర్మాణం అయితే తొలిగిస్తామని తెలిపారు.

హైమాస్ట్ లైట్ల ఏర్పాటు

రెజిమెంటల్‌బజార్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): రెజిమెంటల్‌బజార్ జూలేశ్వరి మాత ఆలయ ప్రాంతంలో హైమాస్ట్ లైట్‌లను కార్పొరేటర్ కొంతం దీపిక శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గతంలో స్థానికులు ఆలయ ప్రాంతంలో చీకటిగా ఉంటుందని హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు చేయాలని కోరారని, విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు చేయించినట్లు కార్పొరేటర్ తెలిపారు. బస్తీవాసులు స్థానిక సమస్యలను తెలిపారని, వాటిని కూడా అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేందర్, ఉమ, యమునా, వినయ్, లావణ్య, కవిత, సునంద, మాలతి తదితరులు పాల్గొన్నారు.

నేడు పద్మారావునగర్ పార్క్ అసోసియేషన్ ఎన్నికలు

పద్మారావునగర్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): పద్మారావునగర్ పార్క్ అభివృద్ధి, సంరక్షణ కోసమే వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీకి ఎన్నికలు నిర్వహిస్తున్నామని వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జూన్ 30న ఆదివారం పార్క్ ఆవరణలో ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని, దానికి ముందుగా వాకర్స్ సభ్యత్వం తీసుకోవలసిందిగా కోరారు. ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులుగా పి.వి.శ్రీధర్, కే.రణవీర్, పీ.వి.సుబ్బారెడ్డి, జె.క్రిష్ణ యాదవ్, కె.కుషాల్, కె.నిరంజన్‌రావు, ఇ.చంద్రశేఖర్ (జర్నలిస్ట్) వ్యవహరిస్తారని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరగటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

మోతీలాల్‌ను పరామర్శించిన ఎంపీ ఈటల రాజేందర్

అడ్డగుట్ట, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగుల కోసం బీజేపీ పోరాటం చేస్తుందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గత ఆరు రోజులుగా గాంధీ ఆస్పత్రిలో నిరుద్యోగుల జేఏసీ నాయకుడు మోతీలాల్ ఆస్పత్రిలో అమరణ నిరాహార దీక్ష చేస్తున్న విషయం తెలుసుకున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ శనివారం రాత్రి గాంధీ ఆస్పత్రికి వచ్చి ఆయన్ని పరామర్శించారు. ఆరు రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నావని, ఆరోగ్యం క్షీణిస్తుందని, నిరుద్యోగుల కోసం బీజేపీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ధైర్యం చెప్పారు. దీక్ష విరమించమని సలహా ఇచ్చాడు. ఎంపీ వెంట బీజేపీ సీనియర్ నాయకుడు మేకల సారంగపాణి ఉన్నారు.



పల్సర్ ఎన్‌ఎస్400 జెడ్‌తో సందడి చేస్తున్న రైడర్స్

మార్కెట్‌లోకి స్పోర్ట్స్ బైక్ పల్సర్ ఎన్‌ఎస్400 జెడ్ విడుదల

రాంగోపాల్‌పేట్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో స్పోర్ట్స్ సెగ్మెంట్‌లో రూపొందించిన పల్సర్ ఎన్‌ఎస్400 జెడ్ ద్విచక్ర వాహనం శనివారం మార్కెట్‌లోకి విడుదల అయ్యింది. సికింద్రాబాద్ సర్దార్‌పటేల్ రోడ్డులోని యాత్రి నివాస్ హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైదరాబాద్ యునైటెడ్ బైకర్స్ క్లబ్ (హెచ్‌యూబీ) ప్రెసిడెంట్ హర్షిత్, వైస్‌ప్రెసిడెంట్ జాన్, సన్నీ, జాకబ్, ఫిమేల్ రైడర్ దీపిక ముఖ్య అతిథులుగా హాజరై 100 మంది యువతకు ఒకేసారి ద్విచక్రవాహనాలను డెలివరీ చేశారు. కార్యక్రమంలో బజాజ్‌ఆటో తెలంగాణ రీజనల్‌మేనేజర్ కల్యాణ్‌రెడ్డి, సర్వీస్ ఆర్‌ఎం స్టాలిన్, సేల్స్ ఏఎస్ఎం సూర్య, మౌర్య పాల్గొన్నారు.

పాడైపోయిన సింటెక్స్ ట్యాంక్.. మూడు రోజులుగా నీళ్లు లేక అవస్థలు



పాడైపోయిన సింటెక్స్ ట్యాంక్

అడ్డగుట్ట, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): నగరంలో మంచినీటి కొరత, గత మూడు రోజుల నుంచి అడ్డగుట్ట తుకారాంగేట్ ప్రాంతాల్లో తాగేందుకు నీళ్లు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తుకారాంగేట్ సాయిబాబా ఆలయం వద్ద ఉన్న సింటెక్స్ ట్యాంక్ పాడైపోయి చాలా రోజులు అవుతున్నా ఎవ్వరూ పట్టించుకోలేదు. ఇప్పటికైనా సింటెక్స్ ట్యాంక్‌కు మరమ్మతులు చేయాలని, విద్యుత్ మోటార్ సైతం పాడైపోవడంతో స్థానికులు జలమండలి ఏఈకి ఫిర్యాదు చేసినా ఎవరు పట్టించుకోవడంలేదని స్థానికులు చెబుతున్నారు. సింటెక్స్‌ను బాగుచేసి ప్రతి రోజు ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయాలని స్థానికులు కోరుతున్నారు. సమయానికి రోజు విడిచి రావాల్సిన మంచినీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నప్పటికీ ఈ ట్యాంక్‌ను బాగు చేస్తే నీళ్లు పట్టుకుంటామని మహిళలు చెబుతున్నారు.